# Vishal Andhra

**Date: 21/06/2018** **Page No: 7** **Location: Main** **Circulation: 30000**

**Edition: Hyderabad**


## Smartworks enters in Hyderabad

### హైటెక్స్‌లో స్మార్ట్‌వర్క్స్ కేంద్రం ప్రారంభం



**విశాలాంధ్ర-శేరిలింగంపల్లి:** అవసరాలకు తగిన, సరళరీతి వర్క్ స్పేస్‌ను అందించే స్మార్ట్ వర్క్స్ హైటెక్ సిటీలో తన నూతన కేంద్రాన్ని బుధవారం ప్రారంభించింది. ఈ కేంద్రం 86,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి, 1700 సీట్ల సామర్థ్యాన్ని కలిగి ఉందని వ్యవస్థాపకులు నితీశ్ సార్దా తెలిపారు. దేశంలో 9 నగరాల్లో మొత్తం 15 కేంద్రాలను కలిగి ఉందని, ఢిల్లీ, గురుగ్రామ్, నోయిడా, కోల్ కతా, బెంగళూరు, ముంబై, పుణె, చెన్నై, హైదరాబాద్‌లలో ఉన్నాయన్నారు. ఈ నూతన కేంద్రంతో హైదరాబాద్ వంటి వృద్ధి చెందుతున్న వాణిజ్య కేంద్రంలో ఆఫీస్ స్పేసెస్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చనుందన్నారు. ఎంప్లాయీ హ్యాపీనెస్ కోషియెంట్, సురక్షిత పని వాతావరణం అందించడం ద్వారా భారతీయ శ్రామిక సిబ్బంది అవసరాలను తీర్చడం తమ లక్ష్యమన్నారు. ఒత్తిళ్ళను తొలగించే పెట్ థెరపీ, చెయిర్ యోగా, ధ్యానం, ఆర్ట్ తరగతులు లాంటివి నిర్వహించేందుకు కూడా ఈ స్పేస్ అనువుగా ఉంటుందని, ఆరోగ్యసంరక్షణకు వీలుగా అత్యాధునిక వైద్యకేంద్రాన్ని కలిగి ఉందన్నారు.


Copyright of the article is with the publication